నిరసనలు.. నిలదీతలు

గ్రామ, వార్డు సభల్లో గందరగోళం.. లబ్ధిదారుల జాబితాలపై ప్రజల ఆగ్రహం

సిద్దిపేట: రాఘవపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

హుస్నాబాద్‌టౌన్: ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాలేదని అధికారులను ప్రశ్నిస్తున్న తిరుపతి

కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి స్వగ్రామం తుక్కాపూర్‌లో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

కొమురవెల్లి: ఐనాపూర్‌లో గ్రామసభలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

నంగునూరు: ఘనపూర్‌లో అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు

జిల్లా వ్యాప్తంగా బుధవారం రెండో రోజూ గ్రామ, వార్డు సభలు నిరసనలు, నిలదీతలతో ముగిశాయి. రైతుభరోసా, రేషన్‌కార్డుల జాబితా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలపై ప్రజాప్రతినిధులు,అధికారులను నిలదీశారు. ఆయాగ్రామాల్లో అధికారులు జాబితాలు ప్రకటించడంతో వాగ్వాదానికి దిగారు. అర్హుల పేర్లు జాబితాల్లో లేవని మండిపడ్డారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 22

చిన్నకోడూరు: ఇండ్లకు పరిహారం చెల్లించాలని ధర్నా చేస్తున్న చేలుకలపల్లి బాధితులు

కోహెడ: నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణరావుపేట: జక్కాపూర్‌లో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్‌లో ఇందిమ్మ ఆత్మీయ భరోసాపై అధికారులను నిలదీస్తున్న మహిళ

హుస్నాబాద్‌రూరల్: నాగారంలో అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు

నర్సాయపల్లి గ్రామసభ రసాభాస

నర్సాయపల్లిలో రసాభాసగా మారిన ప్రజాపాలన గ్రామసభ

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 22: సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభ రసాభాసగా మారింది. తొలుత ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. అనంతరం చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి మాట్లాడారు. ఆ తర్వాత మైక్‌ను జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మైక్ తీసుకొని మాట్లాడుతుండగా మాజీ ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి అభ్యంతరం తెలిపారు. ప్రతాప్‌రెడ్డికి మైక్ ఎలా ఇస్తారని, తమకు కూడా మైక్‌ను ఇవ్వాలని కోరగా, నీకు ఏ అర్హత ఉందని కృష్ణారెడ్డిని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో కాంగ్రెస్-బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మంతెన బాల్‌రెడ్డి ఒకరిపై ఒక్కరూ భౌతిక దాడికి దిగారు. ఈ దాడిలో బీఆర్ఎస్ నాయకుడు మంతెన బాల్‌రెడ్డి చొక్క చినిగిపోవడంతో పాటు గాయాలయ్యాయి. మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డిని పోలీసులు అతని గృహంలో నిర్బంధించారు. గ్రామసభ ప్రాంగణంలోని కుర్చీలు విరిగిపోయాయి. చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు, చేర్యాల ఎస్సై నరేశ్, కొమురవెల్లి ఎస్సై రాజుతో ఇరుపార్టీల నాయకులను శాంతింపజేశారు. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ గ్రామాన్ని సందర్శించి, శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

సిద్దిపేటలో కల్యాణం జరగడం సంతోషం

హరీశ్‌రావును సన్మానిస్తున్న కౌన్సిలర్ దీప్తీనాగరాజు దంపతులు

సిద్దిపేట, జనవరి 22: అయోధ్య బాలరాముడి ప్రతిష్ఠ జరిగిన రోజు సిద్దిపేటలో శ్రీరాముడి కల్యాణం జరగడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట సుభాష్‌రోడ్డులోని హనుమాన్ దేవాలయంలో జరిగిన సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీరాముడి కల్యాణం వైభవంగా నిర్వహించారని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వైభవంగా కల్యాణం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ దీప్తీనాగరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత కుటుంబానికి హరీశ్‌రావు పరామర్శ

సిద్దిపేట పట్టణం 15వ వార్డు గాడిచర్లపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దూదాటి తిరుపతి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ

తిరుపతిని పరామర్శిస్తున్న హరీశ్‌రావు

మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం గాడిచర్లపల్లిలోని తిరుపతిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ ఉన్నారు.

చిన్నకోడూర్‌లో...

చిన్నకోడూర్, జనవరి 22: సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాముని ఉమేశ్ చంద్రను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి బుధవారం పరామర్శించారు. ఇటీవల ఉమేశ్ చంద్ర గుండెకు సంబంధించిన ఆపరేషన్ కావడంతో ఎమ్మెల్యే చిన్నకోడూరులో అతడి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

ఉమేశ్‌చంద్రను పరామర్శిస్తున్న హరీశ్‌రావు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వానం

సిద్దిపేట, జనవరి 22: సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల పెద్దమ్మ దేవాలయంలో ఈనెల 30నుంచి జరిగే కల్యాణమహోత్సవానికి రావాలని మాజీ మంత్రి హరీశ్‌రావుకు బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆగ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడులో నూతనంగా నిర్మించిన కార్యసాధక ప్రాచీన జోడి హనుమాన్ దేవాలయ జీర్ణోద్ధరణ విగ్రహ ప్రతిష్ఠకు, దుద్దెడలో ఈనెల 24

ఆహ్వాన పత్రిక అందజేస్తున్న తోర్నాల గ్రామస్తులు

నుంచి ప్రారంభం కానున్న ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆయా గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు.

'మల్లన్న'ను దర్శించుకున్న విద్యుత్‌శాఖ సీజీఎం

చేర్యాల, జనవరి 22: కొమురవెల్లి మల్లికార్జునస్వామిని బుధవారం విద్యుత్ శాఖ సీజీఎం సాయిబాబా దర్శించుకున్నారు. సీజీఎం ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో డీఈలు కృష్ణయ్య, భానుప్రకాష్, ఆలయ ఎలక్ట్రికల్ ఏఈ భాస్కర్‌రావు తదితరులున్నారు. హైదరాబాద్ నగరంలోని బోయినిపల్లి బీఆర్ఎస్ కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన

మల్లన్నను దర్శించుకున్న విద్యుత్‌శాఖ సీజీఎం సాయిబాబా

అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆలయ వర్గాలు ఘనస్వాగతం పలకడంతో పాటు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందించారు.

అభినందనల వెల్లువ

చేర్యాల, జనవరి 22: పట్టణంలోని పెద్దమ్మ గడ్డ పాఠశాలలో తొమ్మిదో తరగతి అభ్యసిస్తున్న పుట్ట శ్వేత ఇంగ్లిష్ భాషలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ పోటీలో విజయం సాధిస్తున్నది. ఆంగ్ల భాషా ప్రావీణ్యతను పరిరక్షించే నిమిత్తం ఆంగ్ల ఒలింపియాడ్, ఉపన్యాస పోటీ పరీక్షలో శ్వేత మండల స్థాయిలో ప్రతిభ చూపించి జిల్లా స్థాయి పోటీలకు

ఎంపికైంది. జిల్లాలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందింది. ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థి శ్వేతను బుధవారం హెచ్ఎం బండా నాగమణి, ఎంపీవో ఆర్. కిష్టయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. టీచర్లు శ్రీకాంత్, రాకేశ్‌రెడ్డి, రాధిక, శ్రీనివాస్, కనకారెడ్డి, గోవిందరాజు, నర్సింహులు, కిషన్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

చేర్యాల, జనవరి 22: మండలంలోని జడ్పీ హెచ్ఎస్ వీరన్నపేట పాఠశాలలో విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యోగి ఆరెళ్ల హరిరాములు స్పోర్ట్స్ డ్రెస్సులను విరాళంగా ప్రకటించడంతో మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి, మాజీ ఎంపీటీసీ ఎలికట్టె శివశంకరగౌడ్ బుధవారం అందజేశారు. హెచ్ఎం ఎల్లమ్మ, ఉపాధ్యాయులు పద్మ, రాజయ్య, ప్రసాద్, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్, షబానా బేగం, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కొమురవెల్లి, జనవరి 22: మండల కేంద్రానికి చెందిన దివ్యాంగురాలు ముత్యం రామవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి బుధవారం మృతురాలి కుటుం సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. స్వాములపల్లి కనచారి కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. మాజీ జడ్పీటీసీ సిద్దప్ప, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్యగౌడ్, మాజీ సర్పంచ్ మల్లేశం, నర్సింహులుగౌడ్, కొంరెల్లి, రాజిరెడ్డి, విక్కి, భిక్షపతి, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

అభివృద్ధికి తీర్మానాలు

చేర్యాల, జనవరి 22: పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో చర్చించి పలు తీర్మానాలు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి తెలిపారు.బుధవారం మున్సిపాలిటీలో మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పట్టణ అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు చేశారు. వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, చెవిటి లింగం, ఆడెపు నరేందర్, యాట కనకవ్వ, జుబేదా ఖతూన్, ఇన్నమ్మ, తుమ్మలపల్లి లీల, ముస్త్యాల తార, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ నాగేందర్, మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

Md. హజి పాషా తండ్రి Md. అజీజ్ ఉల్ రహమాన్, వయస్సు సుమారు 33 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం.2-60, మైలారం గ్రామం, వర్గల్ మండలం, సిద్దిపేట్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం అను నేను మక్తా మైలారం గ్రామం, వర్గల్ మండలం, సిద్దిపేట్ జిల్లా వద్ద గల సర్వే నెం.6 8/2లో 100 చ.గజాలు విస్తీర్ణం భూమికి యజమానిని. పైన తెలిపిన సదరు ఆస్తి ఎస్ఆర్ఓ గజ్వేల్ వద్ద రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.4538/2017, తేది: 28-07-2017 ద్వారా నేను కొనుగోలు చేయడం జరిగినది. నేను మైలారం నుండి గౌరారం గ్రామానికి బైక్‌పై వెళుతుండగా పైన తెలిపిన డాక్యుమెంట్ నెం.4538/2017 కలిగిన సదరు ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించండి:

సం/- వి. శ్రీనివాస్, అడ్వకేట్ & నోటరీ
గజ్వేల్-502278, సెల్: 9440507247

డాక్యుమెంట్ పోయినది

Md. హజి పాషా తండ్రి Md. అజీజ్ ఉల్ రహమాన్, వయస్సు సుమారు 33 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం.2-60, మైలారం గ్రామం, వర్గల్ మండలం, సిద్దిపేట్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం అను నేను మైలారం మక్తా గ్రామం, వర్గల్ మండలం, సిద్దిపేట్ జిల్లా వద్ద గల సర్వే నెం.7 1లో 90 చ.గజాలు విస్తీర్ణం భూమికి యజమానిని. పైన తెలిపిన సదరు ఆస్తి ఎస్ఆర్ఓ గజ్వేల్ వద్ద రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.3952/2018, తేది: 12-04-2018 ద్వారా నేను కొనుగోలు చేయడం జరిగినది. నేను మైలారం నుండి గౌరారం గ్రామానికి బైక్‌పై వెళుతుండగా పైన తెలిపిన డాక్యుమెంట్ నెం.3952/2018కలిగిన సదరు ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్ పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించండి:

సం/- వి. శ్రీనివాస్, అడ్వకేట్ & నోటరీ
గజ్వేల్-502278. సెల్: 9440507247

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

ధర్నాలో పాల్గొన్న నిర్వాసితులు, డీబీఎఫ్ నాయకులు

గజ్వేల్, జనవరి 22: మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. బుధవారం ఆర్అండ్ఆర్ కాలనీలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి నిర్వాసిత కాలనీలో బాధితులతో సమావేశం అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం, మంత్రులు దామోదర్, కొండా సురేఖ, పొన్నం భూనిర్వాసిత కాలనీల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల్లో 5,212 కుటుంబాల్లో జాబ్ కార్డులు ఉన్నప్పటికీ పనులు చూపడం లేదన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు ఎగొండస్వామి, వేణు, నిర్వాసితులు ముత్యాలమ్మ, లక్ష్మి, నర్సవ్వ, శివకుమార్, కిషన్, నర్సింహులు, అకారం మల్లయ్య, ఎల్లంలు పాల్గొన్నారు.

కొమ్మూరి బెదిరింపులకు భయపడేదిలేదు

మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి

చేర్యాల, జనవరి 22: ఇతర గ్రామాల నుంచి రౌడీలను తీసుకువచ్చి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బెదిరింపులకు పాల్పడితే ఇక్కడ బయపడేవారు ఎవరూ లేరని మద్దూరు మాజీ ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి అన్నారు. చేర్యాల పట్టణంలో బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బీఆర్ఎస్ టౌన్, మండల అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, అనంతుల మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుర్ర వెంకట్‌రెడ్డితో పాటు నర్సాయపల్లి, చేర్యాల మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేర్యాల నియోజకవర్గం గల్లంతు కావడానికి ప్రధాన కారకుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాత్రమేనని, కేసీఆర్ భిక్షతో నాడు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యాడని గుర్తుచేశారు. పార్టీలు మారిన తర్వాత తన పద్ధతులు మార్చుకోకపోవడం వల్ల ఎమ్మెల్యే కాలేదని భవిష్యత్‌లో కాడని జోస్యం చెప్పారు. స్వగ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభకు ఇతర గ్రామాల నుంచి రౌడీలను తీసుకువచ్చి గ్రామంలో చిచ్చురేపొడని, మంతెన బాల్‌రెడ్డి అనే వ్యక్తిపై దాడి చేయించడంతో పాటు తనను పోలీసులు, సిబ్బందితో కలిసి స్టేషన్‌కు తీసుకు పోయే విధంగా చర్యలు తీసుకున్నాడన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు తాము గ్రామసభలో మాట్లాడేందుకు యత్నిస్తున్న సమయంలో తమకు అవకాశం ఇవ్వాలని కోరడంతో రౌడీలతో తమపై దాడికి ఉసిగొల్పినట్లు తెలిపారు. గ్రామాన్ని అన్నివిధాలుగా బీఆర్ఎస్ సర్కారు పాలనలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గూడూరు బాలరాజు, నాయకులు మంతెన బాల్‌రెడ్డి, అరిగె కనకయ్య, హరి, రాజేశ్‌గౌడ్, బంగారి గళ్ల కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ నర్సాయపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ కోసం స్థల పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 22: ధూళిమిట్ట మండలం బెక్కల్ రామలింగేశ్వర స్వామి కొలువైన రామాచల క్షేత్రం వద్ద ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్ కోసం డీఆర్డీవో పీడీ జయదేవ్‌ఆర్య బుధవారం స్థల పరిశీలన చేశారు. గ్రామంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో 3మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విశ్వనాథశర్మ, చైర్మన్ చొప్పరి మల్లేశం, ట్రాన్స్‌కో ఏఈ రాజు పాల్గొన్నారు.

అనర్హులకు పథకాలా?

మాట్లాడుతున్న నిమ్మ రాజీవ్‌రెడ్డి

చేర్యాల, జనవరి 22: కాంగ్రెస్ పాలనలో అనర్హులకు పథకాలు అందుతున్నాయని, సమగ్ర విచారణ జరిపి అర్హులకు పథకాలు వర్తింపజేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి డిమాండ్ చేశారు.మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డులో అర్హులను వదిలి ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు, పెద్ద భవనాలు ఉన్న వారికి పథకాలు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. చుంచనకోటలో జరిగిన సభలో సైతం గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు.

మందుబాబులకు జరిమానా, జైలు

సిద్దిపేట టౌన్,జనవరి 22: మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం జరిమానా, జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్ వివరాల ప్రకారం..పట్టణంలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తా, వేములవాడ కమాన్, ఎల్లమ్మ టెంపుల్ ఎక్స్‌రోడ్డు, రాజీవ్ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని పట్టుకున్నామన్నారు. ఈ మేరకు వాహనదారులను సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరపర్చగా విచారణ జరిపిన రూ.15వేల జరిమానా, ఒకరికి మూడు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

వాహనదారులకు 45 వేల జరిమానా

మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం సర్కిల్ పరిధిలో వాహనాల తనిఖీ చేయగా, 20మంది పట్టుబడ్డారన్నారు. ఈ మేరకు న్యాయమూర్తి కాంతారావు ముందు వాహనదారులను హాజరుపర్చగా వారికి రూ.45వేల జరిమానా విధించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, జనవరి 22: మిరుదొడ్డికి చెందిన బాధితులకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పసులకాడి సంధ్యకు రూ. 31,500 వేలు, గొట్టం లతకు రూ.11 వేలు, ఎండీ.రహీమోద్దీన్‌కు రూ.13 వేలు, సత్తు రాజిరెడ్డికి రూ. 9 వేలు, చెన్నె బాలమల్లుకు రూ.7,500 వేలు, వనం వరుణ్‌సందేశ్‌కు రూ.10,500 వేలు, గున్నాల పరశురాములకు రూ.22,500 వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొట్టం బైరయ్య, బీఆర్ఎస్ నాయకుడు సూకరి లింగం పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలి

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మర్కూక్, జనవరి 22: అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని గణేశ్‌పల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోగా చాలామందిని ఎంపిక చేయకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. అనంతరం ఆత్మీయ భరోసా, రైతుభరోసా జాబితాను గ్రామసభలో సభ్యులకు అధికారులు చదివి వినిపించారు. మాజీ సర్పంచ్ మంజులాశ్రీరాములు, భాగ్యరేఖ, రజనీకాంత్, మల్లేశ్‌గౌడ్, కనకయ్యగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మేరుగు మహేశ్‌కు పరామర్శ

మహేశ్‌ను పరామర్శిస్తున్న బక్కి వెంకటయ్య

సిద్దిపేట అర్బన్, జనవరి 22 : సిద్దిపేట పట్టణ పరిధిలోని లింగారెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు మేరుగు మహేశ్ తండ్రి మల్లేశం ఇటీవల మృతి చెందాడు. బుధవారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో పాటు మాజీ ఏఎంసీ చైర్మన్లు మాదాసు శ్రీనివాస్, ఎడ్ల సోమిరెడ్డి, కొండం వనితారవీందర్‌రెడ్డి, విజితావేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, దేవీ రవీందర్, రామచంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రజా గాయకుడు భీమసేన, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఆంజనేయులు, లింగం, చంద్రం, సంపత్, వెంకట్‌రెడ్డి పరామర్శించారు.

మైలారంలో...

చిన్నకోడూర్, జనవరి 22: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, డీసీసీబీ డైరెక్టర్ నమూండ్ల రామచంద్రం కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 22: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మైరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్‌కుమార్ సూచించారు. బుధవారం మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించడంతో పాటు పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలపై అక్కడి రోగులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పీహెచ్‌సీలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ ఆప్రాన్‌పై డీఎంహెచ్‌వో నారాయణరావు, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రజిత, వైద్య సిబ్బంది ఉన్నారు.

యాక్షన్ ప్లాన్ అమలుచేయాలి

వర్గల్, జనవరి 22: 90 రోజుల యాక్షన్‌ప్లాన్ కచ్చితంగా అమలు చేయాలని డీఐఈవో రవీందర్‌రెడ్డి సూచించారు. బుధవారం వర్గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

గజ్వేల్, జనవరి 22: 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర భారత్-జాగృతి భారత్ గోడపత్రికను బుధవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకుడు పస